విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

ఆదివారం 19 జనవరి 2025 8 పేజీలు

పరిశుభ్రత రాష్ట్రమే లక్ష్యం

☞మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ☞మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొండపి నియోజక వర్గం, టంగుటూరు మండలం, తూర్పునాయుడు పాలెంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి ఏపీ మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తో కలిసి పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిది ద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా శనివారం "స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకాన్ని అమలు చేయగా, గత ప్రభుత్వంలో వాటి నిర్వహణ లేక అవి పాడైపో వడం జరిగిందని, మరలా ఈ ప్రభుత్వంలో మరల వాటిని విని యోగంలోకి తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ పై బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున వారికి బహుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. ఓడిఎఫ్ ను అమలు చేయడం జరుగుచున్నదని, ఇటీవల నూతనంగా ఇళ్ళ నిర్మాణాలు పేదలకు మంజూరు చేయడం జరి గిందని, వారికి కూడా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుచున్న దన్నారు. మిగతా 2 లో ...

పంటలకు గిట్టుబాటు ధర చట్టం

వీరారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - కనిగిరి : రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అందుకు తగిన చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏఐకెఎస్ ప్రకాశం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే వీరారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు ఏపీ రైతు సంఘం (ఏఐకేఎస్) కనిగిరి నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర భద్రత చట్టం కల్పించాలని 13 నెలల పాటు దేశంలోని రైతు సంఘాలన్నీ సమ్మెను నిర్వహించగా గిట్టుబాటు ధర భద్రత చట్టం కల్పిస్తామని పార్లమెంట్లో ప్రధాన నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించడం జరిగింది. పంజాబ్ రాష్ట్రానికి చెందిన రైతు నాయకుడు దలైవాలే గత యభై రోజులుగా హర్యానా రాష్ట్ర సరిహద్దు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దలైవాలే ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వనికి సమస్య పరిష్కరించాలని సూచించిన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఆయనకు మద్దతుగా దేశంలోని రైతు సంఘాలు రైతు కూలీ సంఘాలు అలాగే కేంద్ర కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి కనిగి రి నియోజకవర్గం రైతు సంఘ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి అధ్యక్షత వ హించారు.ఈ సమావేశంలో సీపీఐ కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ యాసిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు పేరం రఘు నాథరెడ్డి, రైతు నాయకులు రమణయ్య, కోటయ్య, రాజ్యం, పాల్గొన్నారు

నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

వివరాలు 4 లో ...

సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రాష్ట్రం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

వివరాలు 6 లో ...

యుగపురుషుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర -ఒంగోలు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ,ప్రముఖ సినీ నటులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వ హించారు. జిల్లాలోని అన్ని ప్రాంతా లలో, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు ప్రాంతాలలో అన్నదాన శిబిరాలు నిర్వహించగా, మరి కొన్ని ప్రాంతాలలో రక్తదాన శిబి రాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఎన్టీఆర్ రాజకీయ జీవితం, సినీ ప్రస్థానం గురించి నాయకులు మాట్లాడారు. ఎన్టీఆర్ ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఒంగోలులో...

జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎన్టీఆర్ 29వ వర్ధంతి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానిక టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన సభలో దామచర్ల మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడు అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త పాటు పడాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ సభ్యత్వాలు తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మానికి ముందుగా టిడిపి కార్యాల యంలో తెలుగు మిగతా 2 లో ...

గ్రామాలు,పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పరిశు భ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శని వారం బాపట్ల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం,పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దా లనే లక్ష్యంతో ప్రతి మూడో శని వారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి కడప జిల్లా,మైదుకూరు పట్టణంలో ప్రారంభించారన్నారు. రాష్ట్ర మొత్తం ఈ కార్యక్రమాన్ని ఏక దీక్షతో నిర్వహించే విధంగా పూర్తి స్థాయిలో సూచనలు చేశారన్నారు. ప్రతి వార్డు,గ్రామ,పట్టణ, జిల్లాలో పరిశుభ్రతను ఎలా పాటించాలి అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మన ఇంటి నుండి పరిశుభ్రతను మొదలు పెట్టాలన్నారు.మన ఇంట్లో ఉండే చెత్తను మూడు రకాలుగా విడ గొట్టాలన్నారు.తడి,పొడి,ప్రమాదకర మైన చెత్తను వాటిని విడివిడిగా చేయాలన్నారు. తడి చెత్త కుళ్ళిపోయి ఎరువుగా మారుతుందన్నారు.ఇది రైతులకు,మన పెరట్లోని చెట్లకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పొడి చెత్త కుళ్లే స్వభావం లేనిద న్నారు.వీటిని మన ఇంటి దగ్గర పారి శుద్ధ్య కార్మికులు వచ్చి సేకరిస్తార న్నారు.ప్రమాదకరమైన వస్తువులను కొనుగోలు చేయుటకు అనేక సంస్థ లు పోటీపడుతున్నాయన్నా రు.ఈ మూడు రకాల చెత్తను పంచాయతీ లలో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరించడం జరుగుతుందన్నారు మిగతా 2 లో ...

పరిశుభ్రత రాష్ట్రమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఓడిఎఫ్ ప్లస్ కూడా అమలు చేస్తూ బహిరంగ మల విసర్జన లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేరుచేస్తూ చెత్త నుండి విద్యుత్ ను కుడా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలు, గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. తొలుత తూర్పు నాయుడు పాలెంలో గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కీ.శే. ఎన్టీఆర్, మాజీ మంత్రి కీ.శే దామచర్ల ఆంజనేయులు, డా. బి.ఆర్. అంబేద్కర్ గార్ల విగ్రహాలకి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఏపీ మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నాయుడు పాలెం గ్రామ సర్పంచ్ రవి కుమార్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

నాదయోగి త్యాగరాజ స్వామికి స్మృత్యంజలి

విశాలాంధ్ర-ఒంగోలు: దేశం గర్వించదగ్గ ప్రముఖ వాగ్గేయకారుడు నాదయోగి త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు ప్రారంభ సందర్భంగా ఒంగోలు నగరంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణం లోని శ్రీ త్యాగరాజ స్వామి విగ్రహానికి పలువురు పుష్ప మాలలు వేసి స్మృత్యంజలి ఘటించారు. ఈ సందర్భంగా లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నిధి కన్నా రాముని సన్నిధి మిన్నయని భావించిన త్యాగయ్య సంగీతంలోని రాగ తాళాలను భగవన్నామస్మరణకే వినియోగించి నాదయోగిగా ప్రసిద్ధి చెందారని, ప్రత్యేకించి తన కీర్తనల ద్వారా తెలుగు భాషకు ఆనాడే వెలుగునిచ్చిన కారణజన్ముడు త్యాగయ్య అని ఆయన కొనియాడారు. వివిధ సంస్థల ప్రతినిధులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, మిడసల మల్లికార్జున రావు, అంగలకుర్తి ప్రసాద్, మెడబలిమి సాంబశివరావు, మద్దులూరి శ్రీనివాసులు, జంధ్యం రాధారమణ, సింగంశెట్టి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పతకమూరి సాంబయ్య నాదస్వర బృందంచే ఆలపించిన త్యాగరాజ స్వామి కీర్తనలు ఎంతగానో అలరించాయి.

దళిత యువకుని బలవన్మరణం పై డిఎస్పీ విచారణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 15 వ తేదీన ఉప్పుగుండూరు లో ఇతర కులాల చే వేధింపులు గురి కాపాడి బలవన్మరణం చెందిన కందుల ప్రవీన్ బలవన్మరణం కేసు ను ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాస్ రావు శనివారం విచారించారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు లోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఆక్వా వ్యాపారి కందుల దానియేలు రెండో కుమారుడు కందుల ప్రవీణ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంటాం అని ఒంగోలు కు చెందిన ఇద్దరు యువతులు నమ్మించి మోసగించారు. ప్రవీణ్ హైదరాబాద్ లో బ్యాంకు ఆఫ్ అమెరికా లో ఉద్యోగం చేసేవాడు. ఈ క్రమంలో ఒంగోలు గోపాల్ నగర్ కు చెందిన వాకా తిరుమలరావు కుమార్తె వాకా హరిణి లక్ష్మి మరియు ఒంగోలు కమ్మ పాలెం కు చెందిన యామిని చౌదరి లు ప్రవీణ్ తో పరిచయం పెంచుకున్నారు. గత ఐదు సంవత్సరాలగా హరిణి లక్ష్మి తో ప్రవీణ్ ప్రేమాయణం నడిపాడు ప్రవీణ్ తండ్రి వ్యాపారస్తుడు కావడం తో సుమారు ముప్పై లక్షల రూపాయలు విడతల వారీగా ఈ ఇద్దరు యువత్తులు వారి అవసరాలకు తీసుకున్నారు. ఇంట్లో కూడా లక్ష్మి హరిణి తాను ప్రేమించు కుంటున్నాం అని తోరలో పెళ్లి కూడా చేసుకుంటాం అని చెప్పారు. కానీ ప్రవీణ్ డబ్బులు పెట్టుబడిగా అమెరికా లో ఎంస్ కోర్స్ పూర్తి చేసిన హరిణి లక్ష్మి మరియు యామిని చౌదరి ప్రోగ్లమ్ తో అడ్డం తిరిగింది. ఇరు మధ్య ఈ మెయిల్స్, చాటింగ్, వీరు హైదరాబాద్ లో ఒకే రూమ్ లో పది నెలలు కలిసి ఉన్నారు. ప్రవీణ్ తమను పెళ్లి చేసుకోమని వేధిస్తున్నాడని సైకో అని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ మేడ శ్రీనివాస్‌రావు ఉప్పుగుండూరుకు చెందిన కందుల దానియేలు వాకా తిరుమలరావు మరికొందరిని పిలిపించి విచారించారు. పరువు తీసిన వాకా తిరుమలరావు అతని కుమార్తె హరిణి లక్ష్మి మరియు స్నేహితురాలు యామిని చౌదరి లను శిక్షించాలని తన మెయిల్ లో కూడా సూసైడ్ నోట్ పెట్టుకున్నాడు. డిఎస్పీ వెంట నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ కూడా ఉన్నారు. ప్రవీణ్ బలవనమారనైకి కారకులిన తిరుమల రావు హరిణి లక్ష్మి, యామిని చౌదరిలను అమెరికా నుండి తెప్పించి అరెస్ట్ చేయాలని దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ డిమాండ్ చేసారు.

గ్రామాలు,పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

.ప్రతి ఇంటికి ఒక ఆర్ఎఫ్ఐడిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రతిరోజు దాన్ని స్కాన్ చేసి మీరు ఎన్ని బకెట్ల చెత్తని ఇస్తున్నారో లెక్కిస్తుందన్నారు.తద్వారా పాయింట్లు ఇవ్వడం జరుగుతుందని,ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.శనివారం జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తుంద న్నారు. ప్లాస్టిక్‌ను వాడకుండా ఉంటే సగం పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు.అందరూ ఈరోజు నుండి ప్లాస్టిక్ వాడటం ఆపేసి జనపనార,కాటన్‌తో తయారు చేసిన వస్తువులను వాడాలన్నారు. శుభకార్యాలలో స్టీల్ గ్లాసులు,స్టీల్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.

– బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టానికి ప్రతిఫలంగా మనమందరం ఆయన మార్గంలో నడవాలన్నారు.ప్రభుత్వ విధివిధానాల్లో భాగంగా ప్రజలు

బాగుండాలన్నారు.మున్సిపాలిటీ వ్యవస్థ ప్రజలకు చేదోడు వాదోడుగా పనిచేయాలన్నారు.ప్రజలు తడి,పొడి చెత్తను వేరు చేసి అందించే విధంగా ఉండాలన్నారు.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు.వీటన్నింటికీ మూలం పరిశుభ్రత అని తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. సమస్త జీవులు,ప్రజలు,సుఖ సంతోషాలతో ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా ఉండుటకు మన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు.ఈ విధంగా చేస్తే మనం కలలు కంటున్నా స్వచ్ఛ భారత్,స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ బాపట్లని సాధిస్తామన్నారు.పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తుందన్నారు.మున్సిపల్ అధికారులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు.తద్వారా ప్రజలు చైతన్యం పొందుతారన్నారు.ప్రజలు ఇంటి పన్ను,నీటి పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహద పడాలన్నారు.

– బాపట్ల,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం యొక్క బాధ్యత అని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య పరిస్థితులు బాగుంటాయన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.ప్రభుత్వాలు ఎన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించిన ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు.ప్రజల భాగస్వామ్యం లేనిదే ఆ కార్యక్రమాలు విజయవంతం కావని అన్నారు.ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వులై స్వచ్ఛ బాపట్లను,ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్,బాపట్ల ఎమ్మెల్యే,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,బీసీ సంక్షేమశాఖ అధికారి శివలీల,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,తాహశీల్దార్ సలీమా,రెడ్ క్రాస్ నారాయణభట్టు తదితరులు పాల్గొన్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

మొదటి పేజీ తరువాయి

యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని దామచర్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 108 మంది వరకు రక్తదానం చేశారు. తదుపరి ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 12వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు. అనంతరం అద్దంకి బస్టాండు సెంటర్లోని ఎన్టీఆర్, మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు, మాజీ రాష్ట్ర మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐదవ డివిజన్లోని గోపాల్ నగర్ ఎక్స్టెన్షన్ లో గల తిరుపతమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తూర్పు కమ్మ పాలెం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గుడి వద్ద, అంజయ్య రోడ్డు లోని నిర్మల్ నగర్ పార్కు వద్ద, చెన్నకేశవస్వామి లేఅవుట్లో గల ఎన్టీఆర్ పార్కు వద్ద గల బైపాస్ రోడ్డు ఫ్లైఓవర్ కింద గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జిల్లా నాయకులు కంది రవిశంకర్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ఈదర మోహన్, నాయకులు, పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ...

జిల్లా టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా పార్టీ నేతలు ఘనమైన నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి డాక్టర్.పసుపులేటి పాపారావు, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, వేమూరి సుబ్బారావు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ముప్వా శివ, ఎస్టి సెల్ మీడియా కోఆర్డినేటర్ పి.మురళి వెంకటేశ్వర్లు, అభిమానులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి నగరం మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని మున్సిపల్ ఆఫీసులో మొక్కలు నాటి రోడ్లను పరిశుభ్రం చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నగరం మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఎమ్మార్వో ఆర్. బ్రహ్మయ్య, యడ్లపల్లి



రామబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్, మన్నం ప్రసాదు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు,వార్డు కౌన్సిలర్లు,పట్టణ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ ప్రభుత్వంలో 2019-24 మధ్య గిద్దలూరు నియోజకవర్గంలో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల్లో చోటు చేసుకున్న అవినీతిపై విచారణకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ ముప్పూరి వెంకటేశ్వరరావును విచారణ అధికారిగా నియమించారు. బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాటికలపూడి జయరాం నియోజకవర్గంలోని 52 గ్రామపంచాయతీల్లో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల్లో అవినీతి చోటు చేసు కుందని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. 52 పంచాయతీలలో ప్రధానంగా మూడు రకాల పనుల్లో (స్టాగర్డ్ ట్రెంచస్, కన్‌స్ట్రక్షన్ ఆఫ్ వాటర్ అబ్జార్షన్ ట్రెంచస్, ఫారం పాండ్స్) అవినీతి జరిగినట్లుగా జయరామ్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఉపాధి పనుల్లో జరుగుతున్న అవినీతికి కేవలం ఫీల్డ్ అసి స్టెంట్లను మాత్రమే బాధ్యుల్ని చేసి, ప్రభుత్వం మారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తున్నారే కానీ, అవినీతిని తొలగించడం లేదని, డ్వామాలో అవినీతి ఆగటం లేదని జయరాం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ పనుల అవినీతిలో టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, ఏపీఓ, ఏపీడి, ఎంపీడీఓ, పీడీలకు వాటా ఉందని జయరామ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డ్వామా పీడీ జోసఫ్ కుమారును ఆదేశించారు. అయితే ఫిర్యాదుదారుడైన జయరాంను విచారించకుండానే, విచారించినట్లుగా, డ్వామా అధికారులు పిజిఆర్ఎస్ లో ఎవరిదో ఫోటో అప్లోడ్ చేసి, సమస్య పరిష్కరించినట్లుగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిపై జయరాం కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు 22 న బేస్తవారిపేటలోని డ్వామా కార్యాలయంలో విచారణను ప్రారంభించనున్నారు. డ్వామా ప్రారంభించిన తొలినాళ్లలో కనిగిరి ఎండిటీ పరిధిలో డబ్ల్యుడిటీ మెంబర్ (ఇంజనీర్)గా పనిచేసి, డ్వామా డబ్ల్యుడిటీ మెంబర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడైన జయరాం సాక్ష్యాధారాల ఆధారంగా అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆసక్తిగా మారింది.

సబ్‌జైల్ తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : జిల్లా కోర్టు ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు గిద్దలూరు పట్టణంలోని సబ్ జైలును ప్యానల్ న్యాయవాది సి. హెచ్. పోలయ్య, పారాలీగల్ వలంటీర్ అద్దంకి. మధుసూధనరావు శనివారం తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల , ఆరోగ్య సమస్యలపై, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైల్ కానిస్టేబుల్ రమణయ్య, ఖైదీలు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ చెందిన కందుల ప్రవీణ్ ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడటానికి ఒంగోలులోని గోపాల్ నగరానికి చెందిన చెందిన ఓ యువతితో పాటు ఆమె తండ్రి ఆమె స్నేహితురాలు కారణమంటూ ప్రవీణ్ తండ్రి డానియల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఉప్పుగుండూరులో విచారణ చేపట్టారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఎన్టీఆర్

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగోడి ఆత్మగౌరవం ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ద్వారా సాధ్యమైందని టీడీపీ నాయకులు అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూల అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ అంబయ్య కుమారుడు రావి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా టిడిపి అధికార ప్రతి గౌడకట్ల హరికృష్ణ, బీరం వెంకటేశ్వర రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలెట్) ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, యేరువ చెంచి రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి దుర్మార్గం చెందిన సంఘటన మండలంలోని చౌటపల్లి వద్ద ఒంగోలు మార్కాపురం ప్రధాన రహదారిపై శనివారం ఉదయం చోటు చేసుకుంది. చౌటపల్లి ఎస్సీ కాలనీకి చెందిన చిరుగూరి పెద్ద నాగయ్య (56) ఉదయం కాలనీ నుంచి పాలు తెచ్చుకునేందుకు బస్టాండుకు నడిచి వెళుతుండగా మార్కాపురం నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న ట్రాలీ ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. నాగయ్యకు భార్య నలుగురు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న ఎస్సై రాజ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకే 'ఉల్లాస్'

తహసీల్దార్ సీహెచ్ ఉష

విశాలాంధ్ర-పీసీపల్లి : మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకే ఉల్లాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ సిహెచ్ ఉష అన్నారు శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏపీవో సత్యానందం ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘల పరిధిలో పలువురు మహిళలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి వారికి చదువుపై ఆసక్తి అలాగే శ్రద్ధగా నేర్పించే కార్యక్రమమే ఉల్లాస్ ఉద్దేశమన్నారు. ప్రతి గ్రామైక్య సంఘాల పరిధిలో 30 మంది చొప్పున నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. యువతతో డిజిటల్ పద్ధతిలో చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి నిరక్ష్య రాస్యులైన మహిళలు సమయం కేటాయించుకొని చదువు నేర్చుకోవాలన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలని వివాహ చట్టం ప్రకారం 18 సంవత్సరాల నుండి నా అమ్మాయికి 21 సంవత్సరం నిండిన అబ్బాయికి వివాహ చట్టం వర్తిస్తుందన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు ఏపీఎం సత్యానందం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో మొదట విడుదల 6 గ్రామపంచాయతీలలోని 629 మంది నిరక్షరాస్యలను గుర్తించడం జరిగిందన్నారు. అందరూ సక్రమంగా విధులు నిర్వహించి అక్షరాస్యతను సాధించాలని తెలిపారు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమతి మాట్లాడుతూ ఒకటి నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగ న్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ,ఏపీవో వయోజన విద్యా సూపర్‌వైజర్ వెంకటేశ్వర రెడ్డి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమతి ఎస్ కే జిలాని. మరియమ్మ భ్రమరాంబ విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీపీ సుంకర సునీత

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు అధికారులు పనిచేయాలని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపహాలులో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఆర్ జనార్ధన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అర్హత గల పేదలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు సకాలంలో అందించాలన్నారు. జడ్పీటీసీ తాతపూడి మోజెస్ రత్నం రాజు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అధికారులు పేద ప్రజలందరికీ పథకాలు అందించి వారిని అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం పశు వైద్యాధికారిని ఎం విజయలక్ష్మి మాట్లాడుతూఊరూరా పశు గ్రాసాలు 60 ఎకరాలు మంజూరు అయ్యాయని, అందులో మూడు రకాల గడ్డి అయిన నేపియర్, సూపర్ నేపియర్, కోఫోర్ గడ్డిని పెంచాలని అన్నారు. ఈనెల 20 తేదీ నుండి 31 వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలానికి మీని గోకులం షెడ్లు 31 వరకు మంజూరు అయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని వాటికి త్వరలోనే బిల్లులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ రైతులు తమ పంటలు వివరాలను గ్రామ వ్యవసాయ సహాయాలకు తెలియజేసి రికార్డుల్లో నమోదు చేయించుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారి తూము వెంకటేశ్వర రెడ్డి, ఉపాధి ఏపీవో కే నాగరాజు, వైద్యాధికారి ఎం జాస్మిన్, సిడిపిఓసిహెచ్ భారతి, తదితర అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి: సీఐ సోమశేఖర్

విశాలాంధ్ర-కొండపి : పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కొండపి సర్కిల్ ఇనిస్పెక్టర్ జి సోమశేఖర్ తెలిపారు. కొండపి సర్కిల్లో సర్కిల్ కార్యాలయం పరిధిలోని కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాల పోలీస్ సిబ్బందితో శనివారం డ్రిల్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. విధి నిర్వహణ నిబద్ధతతో పని చేయాలన్నారు. అదేవిధంగా సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించారు. అదేవిధంగా సిబ్బందికి కుటుంబ ఇబ్బందులు డ్యూటీలో తలెత్తే సమస్యలు గ్రీవెన్స్ లో తెలపాలన్నారు. అదేవిధంగా కొండపిలో ట్రాఫిక్ సమస్య లేకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్, మర్రిపూడి ఎస్సై రమేష్ పొన్నలూరు ఎస్సై అనూక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భాగస్వాములు కావాలని దర్శి నియోజకవర్గ టీడీపీ కూటమి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముండ్లమూరులోని బస్టాండ్ సెంటర్లో ఉన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆయన పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసి సంచలన సృష్టించడం అభినందనీయమన్నారు. టీడీపీ సభ్యత్వం పొందడం ప్రతి కార్యకర్త గర్వంగా ఆనందపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తెల్లమేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కీశే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకల సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకె సుబ్బారావు జిల్లా ఉపాధ్యక్షులు బాలినేని చెంచిరెడ్డి మాజీ బిజెపి మండలఅధ్యక్షులు మందాడి సుబ్బారావు మండల ప్రధాన కార్యదర్శి బాలినేని కళ్యాణ్ రెడ్డి పేర్నమిట్ట నాయకులు దేసు రాంబాబు జనసేన మండల అధ్యక్షులు ముద్రగడ్డ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల : వెలుగొండ ప్రాజెక్టు జలాల సాధన కోసం కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా సిఐటియు కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం వెలిగండ్ల ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం అయినకోట వెంకట రంగయ్యఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 గురువారం మధ్యాహ్నం మూడు గంటలకి కనిగిరి క్లబ్ రోడ్డులో జరిగే బహిరంగ సభ కు హాజరై జయప్రదం చేయాలని కోరుతూఈ బహిరంగ సభకు ఆలిండియా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతున్నారని మహాసభకు కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు అందరూ హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. పగడాల చెక్రి రావు, కండె బాల కృష్ణ, కాకర్ల నారాయణ, రంగస్వామి, రామకృష్ణ, కాశం పేరా, సుందరరావు, బాలయ్య ,బాల కాశయ్య ,చంద్రశేఖర్, నాగమ్మ, నారాయణమ్మ, ప్రభావతి ,చెన్నమ్మ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తాళ్లూరు : పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలను వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర వెలకట్టలేని దని దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొట్టి పాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్లు అన్నారు. తాళ్లూరు విశాలాంధ్ర -2025 క్యాలెండరును వారు శనివారం ఆవిష్క రించారు. దశాబ్దాల కాలంగా విశాలాంధ్ర పేదల సమస్యల కోసం కృషి చేస్తూ ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తూ పనిచేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు శాగం కొండా రెడ్డి, మానం రమేష్ బాబు, కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే), నియోజక వర్గ అధ్యక్షుడు షేక్ మీరా మోహినుద్దీన్, తాళ్లూరు యువ నాయుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ తూము శివ నాగి రెడ్డి, సొసైటీ చైర్మన్ గొంది రమణా రెడ్డి (సమర), కైపు రామ కోటి రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, పాశం సూరిబాబు, పిన్నిక రమేష్, యువ నాయకుడు నవులూరు విద్యాసాగర్, సునుం ఆదినారాయణ రెడ్డి, పాలం అంజి రెడ్డి, వంగపల్లి నాగేశ్వర రావు చాట్ల డానీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ విద్యను నేర్పించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యను నేర్పించాలని ఉల్లాస్ సూపర్వైజర్ ఎస్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఉల్లాస్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలన్నదే ఉల్లాస్ పథకలక్ష్యమని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అక్ష రాస్యతే ముఖ్యమన్నారు. అనంతరం ఉల్లాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి మహిళను విద్యావంతురాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి మహిళను విద్యావంతురాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ఎడ్యుకేషనల్ సూపర్వైజర్ లు సురేఖ జ్యోతి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు శనివారం వెలుగు వి ఓ ఎ ల ఏపీ ఎం లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరై ఎడ్యుకేషనల్ సూపర్వైజర్లు సురేఖ జ్యోతి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్ టీచర్లు ను ఎంపికచేసి ఒకరికి పదిమంది స్వయం సహాయక సంఘాలలోని నిరక్ష్య రాసులను గుర్తించి వారికి సృజనాత్మక డిజిటల్ ఫైనాన్సియల్ పై విద్యావంతులుగా తాయారు చేసే విధముగా చూడాలని కోరారు. ఎంపీడీవో సురేష్ బాబు ఎంఈఓ ఎంకా రెడ్డి అంగన్వాడీ సూపర్వైజర్స్ ఏపీఎం టి బాబురావు సిసిలు రామాంజనేయులు వి.శ్రీను సిహెచ్ శ్రీను చెంచులక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన బొమ్మని లక్ష్మమ్మ (70) తన గృహంలోని బాత్ రూమ్‌లో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి కాలుజారి కింద పడటంతో తల నేలకు తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గిద్దలూరు వైద్యశాలకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారావు

విశాలాంధ్ర-దర్శి : కేంద్రంలో అధికారులు ఉన్న నరేంద్ర మోదీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్ర బాబు నాయుడు ఇద్దరూ కూడా నిరుద్యోగ యువతను మోసం చేసిన వారేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎం సుబ్బారావు విమర్శించా రు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) దర్శి నియోజకవర్గ మహాసభ ఏపీటీఎఫ్ భవన్‌లో శనివారం జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వని ప్రధానమంత్రిగా చరిత్రలో నిలుస్తారన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో నిరుద్యో గులకు ఆశాజనకమైన హామీలను ఇచ్చి ఇప్పుడు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగా సాక్షాత్తు అత్యున్నత సభలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై అవమాన కరమైనటువంటి వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా రాష్ట్ర పర్యటనకు రావ డంపై ఆయన వ్యతిరేకత వ్యక్తపరి చారు. అంబేద్కర్ క్షమాపణ చెప్ప కుండా ఏ విధంగా ప్రజల్లోకి వస్తా రని ఆయన ప్రశ్నించారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు యువతను చూస్తున్న చిన్న చూపు పై ఏఐవైఎఫ్ ఉద్యమ బావుట ఎగరవేస్తుందని తెలిపారు.జనవరి 26 ఒంగోలులో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభ జరుగుతుందని,ఫిబ్రవరి 5 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అని తెలిపారు. ఈ మహాసభలలో దేశంలో రాష్ట్రంలో యువత ఎదు ర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి పరిష్కారాలపై అధ్యయనం చేసి ఉద్యమ రూపకల్పన చేసి యువతను ఏకతాటిపై తీసుకువచ్చి పోరాటాల సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ మహాసభలలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సన్నెబోయిన.రామాంజి యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ మహా సభలలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీరామ్ చటర్జీ, నరసింహ, నరేంద్ర, శ్యామ్, తిమోతి, అనిల్,స్టాలిన్, ప్రభుదేవా యువకులు పాల్గొన్నారు.

బికారి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కీ శే మాజీ టిడిపి నాయకులు రిటైర్డ్ ఎంపీడీవో షేక్ బికారి సాహెబ్ పేద ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సేవ సంకల్ప ట్రస్ట్ చైర్మన్ ఎండి హసీనాబేగం తన నివాసం వద్ద శనివారం రిటైర్డ్ ఎంపీడీవో బికారి ఆరవ వర్ధంతి వేడుకలు శనివారం సేవ సంకల్ప ట్రస్ట్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ముందుగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. 80 మంది పేదలకు నిత్యవసర వస్తువులను దాత సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షు రాలు ఎండి హసీనా బేగం స్వచ్ఛందంగా అందించారు. టిడిపి పార్టీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు మాజీ జెడ్పీటీసి తన్నీరు శ్రీనివాసరావు బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్ మాజీ ఎంపీపీ వివరం గోవిందు నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు టిడిపి నాయకులు ఎస్ శ్రీరామ్మూర్తి చిట్టెం శెట్టి శ్రీనివాసరావు తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నె మాధవిలత మందాడి వెంకటేశ్వర్లు సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకటరమణ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి సెక్రెటరీ చిపుకుల సుబ్బయ్య జాయింట్ సెక్రెటరీ కె వెంకటేశ్వర్లు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు ట్రస్ట్ సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు కే జయ రావు ఏ గోపాల్ పాల్గొన్నారు.

'జాలాది'కు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-ఒంగోలు: సాహితీవేత్త ఉపాధ్యాయులు జాలాది మోహన్ తెలుగుకీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైనారని అంతర్జాతీయ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. జాలాది మోహన్ తెలుగు భాష,సాహిత్యం,తెలుగు కళల పరిరక్షణకు నిరంతరాయంగా విశేష కృషి చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, అభయ కళారాధన,ప్రకాశం రచయితల సంఘం, స్టెప్,గజల్ చారిటబుల్ ట్రస్ట్, తెలుగు అకాడమి,నేషనల్ బుక్ ట్రస్ట్,మల్లవరపు జాన్ మధురసాహిత్య భారతి,సహజ సాహి తి,ప్రపంచ తెలుగు మహాసభలు, పీఎంకెమ్మెన్ ఆర్ట్స్,రాంకీ ఫౌండేషన్,ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ,ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ,భారతీయ బాషా కేంద్రం మైసూర్,సాహిత్య అకాడమీ న్యూ ఢిల్లీ,కృష్ణా జిల్లా రచయితల సంగం,విద్యాశాఖ బి ప్రకాశం డిస్ట్రిక్ట్,జయసింహా మైండ్ డైనమిక్స్,,పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళాపరిషత్ విజయవాడ బుక్ ఫెస్టి వల్ సొసైటీ తానా, తానా ప్రపంచవేదిక సిలికానంధ్ర,సిద్ధార్ధ అకాడమీ,విజయవాడ, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్,మల్లెతీగ, మానవత,గుంటూరు,ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ శ్రీ కలవేదిక చైతన్య విద్యా సంస్థలు గ్లోబల్ ఫౌండేషన్ మరియు ఇంకా అనేక జాతీయ,అంతర్జాతీయ సంస్థలు ప్రశంస పత్రాలతో జాలాది మోహన్ ను అభినందించి పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించాయి.జనవరి 21తేదీన విజయవాడ లోని శ్రీ కౌత విలాస్ కలవేదికలో జరిగే కార్యక్రమంలో తెలుగు కీర్తి జాతీయ పురస్కారం అందుకోనున్నారు.ఈ సందర్భంగా జాలాది మోహన్ మాట్లాడుతూ ఈ తెలుగు కీర్తి పురస్కారానికి తనను ఎంపిక చేసినందులకు శ్రీ కళావేదిక నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మరంగా శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు మండల కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నందు శనివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా ఆదేశాల మేరకు సంతనూతలపాడు ఎంపీడీవో డి సురేష్ బాబు పర్యవేక్షణలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్ దీనిని పర్యవేక్షించారు. గ్రామంలో ముమ్మరంగా శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు నందు మానవహారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ దర్శి నాగమణి,తన్నీరు శ్రీనివాసరావు గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు మండల తెలుగు యువత అధ్య క్షులు ముప్పరాజు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్ సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, భాస్కరరావు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు సిహెచ్ వెంకటసుబ్బయ్య బొద్దు హరి,ఉమా అంజయ్య పాల్గొన్నారు.

సిమ్లా సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ టూర్ లో భాగంగా శనివారం సిమ్లాలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు మరియు గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, యూకో బ్యాంక్, నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ మరియు హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ,ప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి సంపు కోసం స్థలం పరిశీలన

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మండలం మర్రిపాలెం గ్రామంలో ఇంటర్మీడియట్ నీటిసంపు కొరకు స్థల పరిశీలన చేసిన ఎంపీడీవో రాఘవేంద్ర, ఈ నీటి సంపు వలన కె.వి పాలెం,ఏలూరు వారిపాలెం,ప్రజలకు తాగునీరు అందించాలంటే ముందుగా ఈ సంపుకు తాగునీరు సరఫరా చేయాలి మర్రి పాలెంలో ఇంటర్మీడియట్ సంపు నిర్మించి మోటార్ల ద్వారా పంపు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం స్థల పరిశీలన జరిగింది. ఏ. ఈ. శాంతి ప్రియ, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు టిడిపి నాయకులు పుట్ట శీను,నారాయణ,ఏలూరు వారి పాలెం సర్పంచ్ శ్రీలక్ష్మి,సురేష్, బొడ్డు కోటేశ్వరావులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘననివాళి

విశాలాంధ్ర - యద్దనపూడి : విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య, వజ్జా సుబ్బరామయ్య,కొరటాల వంశీకృష్ణ,కోయి సతీష్, కర్లపూడి నారాయణస్వామి,సింగు చంద్రశేఖర్,దొడ్డ అప్పారావు,దోడ్డ మహి శ్రీనివాస్, వంకాయలపాటి సుబ్బారావు, రాటకొండ వరదబాబు, దరువురి వీరయ్య చౌదరి, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, నర్రా చంద్రశేఖర్, గండు వీర శంకర్ రావు, గండు గోపికృష్ణ, పూనూరు గ్రామంలో టిడిపి అధ్యక్షులు బోయపాటి సాంబశివరావు,నీటిసంఘం అధ్యక్షులు గన్నమనేని ప్రభాకరరావు, బత్తుల బాలకృష్ణ, ఈదల అనిల్ కుమార్, తల్ల పనేని సుధాకర్, ముప్పాళ్ల వెంకటేశ్వర్లు, దుగ్గినేని కోటేశ్వర రావు, దరువూరి చౌదరి, గన్నమనేని పిచ్చయ్య చౌదరి, టిడిపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - పర్చూరు : సమాజంలోని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు శ్రమదానం చేయాలని ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్వచ్ఛత దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా స్వచ్ఛత క్రమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిశుద్ధ కార్మికులతో ఎంపీడీవో కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయం,ఆర్టిసి బస్టాండు,ప్రజా మూత్రశాలలను శుభ్రం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్,ఈఓఆర్డి కొసన సత్యనారాయణ,సర్పంచ్ మల్లా అంజమ్మ, పంచాయితీ, సచివాలయ, మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ దివస్ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అద్దంకి : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మునిసిపల్ చైర్‌పర్సన్ లక్కీనబోయిన ఎస్తేరమ్మ అన్నారు.శనివారం అద్దంకి మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో పలు వీధుల్లో స్వచ్ఛ దివస్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల మధ్య సమన్వయం ఆవశ్యం

విశాలాంధ్ర - పర్చూరు : అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మేక ఆనంద్‌కుమారి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశం హాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అందుకు వివిధ పథకాల గురించి అధికారులు,గ్రామ సర్పంచులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా చెప్పారు.సమావేశంలో ప్రజా ప్రతినిధిల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు.అనంతరం వివిధ శాఖల సమీక్ష నిర్వహించారు.వ్యవసాయ శాఖ ఏవో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దు అని చెప్పారు.వ్యవసాయశాఖ,ఎఫ్‌సిఐ ఆధ్వర్యంలో చెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 104 వైద్యాధికారి ఏకాంబరేశ్వర రావు మాట్లాడుతూ 35 నుండి 40 సంవత్సరాల ఉన్నవారు క్రమం తప్పకుండా బీపీ, షుగర్ థైరాయిడ్ పరీక్షలు నిర్వహించుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని చెప్పారు. ఈఓఆర్‌డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీలో చేపట్టాలని చెప్పారు.చెత్త నిర్వహణకు గతంలో నిర్మించిన తాటాకుల చెత్త షెడ్డు పనిచేయడం లేదని వాటి స్థానంలో రేకుల షెడ్డు నిర్మాణాలు చేపట్టాలని అందుకు సర్పంచులు ,కార్యదర్శులు చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్రామాల పారిశుద్ధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు,జనరల్ ఫండ్ నిధులు 30 శాతం వరకు వెచ్చించవచ్చని తెలిపారు.ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో 90 శాతం అభివృద్ధి పనులు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద జరుగుతున్నాయని 30 మంది సభ్యులు కలిసి ఒక గ్రూప్‌గా ఏర్పడి పనులు చేయడం ద్వారా నిధులు ఎక్కువగా వస్తాయని చెప్పారు.ఎంఈఓ వెంకట్రామయ్య మాట్లాడుతూ పాఠశాల విలీనానికి సంబంధించిన 117 జీవో రద్దయిందని చెప్పారు.యూపీ స్కూల్లో 60 ఎన్రోల్ దాటిన స్కూళ్లను హై స్కూల్‌గా అప్గ్రేడ్ చేస్తారని తెలిపారు.నాగులపాలెం ఉర్దూ స్కూల్ చుట్టూ వర్షపు నీరు చేరి పిల్లలు బడికి వెళ్ళడానికి ఇబ్బందికరంగా ఉందని మెరక వేయించాలని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య పరిష్కరిస్తానని చెప్పారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

ఎమ్మెల్యే ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయా లకు అనుగుణంగా నేడు చంద్రబాబు నాయుడు పేద ప్రజల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునః నిర్మాణానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు,పార్టీ నాయకులు అమ్మి శెట్టి కిషోర్, మన్నే పసి, దోప్పలపూడి సుధాకర్, గొట్టిపాటి నరహరి ప్రసాద్ పాల్గొన్నారు. పలు గ్రామా ల్లో తెలుగుదేశం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - బల్లికురవ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని తద్వారా అంటువ్యాధులకు దూరంగా ఉంటూ, ఆహ్లాద కరమైన వాతావరణంలో జీవించవచ్చని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఈవోపీఆర్డి డి.సుమతి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వల్లాపల్లి గ్రామంలో పరి సరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరు తమ వంతుగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక పాఠశాల ఆవరణలో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి,పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర - అద్దంకి : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ పేదరికం లేని సమాజానికి బాటలు వేసిన యుగ పురుషుడు టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం అద్దంకిలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు.కాకానిపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాసరావు,బాపట్ల పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు నాగిని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రావినూతలలో ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామంలో అంబేద్కర్ నగర్ వద్ద నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలతో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మోపర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం మండల వ్యవస్థను ఏర్పాటు ఎన్నో సుస్థిరమైన పథకాలను వినూత్నమైన ఆలోచనతో ప్రతి ఒక్కరికి పరిపాలన దగ్గర చేయాలి అనే సత్సంకల్పంతో సినీ రంగం నుంచి రాజకీయం అంటే పదవి కాదు సేవ అని నిరూపించే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఘనుడు నందమూరి తారక రామారావు అన్నారు.పార్టీ స్థాపించిన కొద్ది నెలల్లోనే తెలుగు నాట ప్రభంజన విజయకేతనాన్ని ఎగురవేస్తూ ప్రభుత్వ ఏర్పాటును సంకల్పించిన మహోద్ధారకుడు నందమూరి తారకరాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కారుసాల నాగేశ్వరరావు (బాబు),కారుసాల గురుబాబు, కావూరి ప్రసాద్,రేపూరి ప్రభాకర్, చెంచయ్య, సుందర్‌రావు, లాజరు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌కు ప్రభుత్వ కృషి

విశాలాంధ్ర - వేమూరు : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం వేమూరులో స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ర్యాలీలో పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పి పద్మజ, ఎంపీడీవో శివన్నారాయణ,తహసీల్దారు సుశీల, పిఏపిఆర్డి శేఖర్, ఏపీఎం శోభన బాబు,పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి నవకుమారి, టిడిపి నాయకులు విజయ్‌బాబు, డ్వాక్రా మహిళలు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయించండి

విశాలాంధ్ర - చీరాల : ప్రభుత్వం కేటాయించాలనుకునే మద్యం దుకాణాలు కల్లు గీత కులాలకు కాకుండా కార్మికులకు కేటాయించాలని ఏపీ గౌడ, ఇడిగా,శెట్టి బలిజ,శ్రీ సైన, యుత కల్లు గీత కార్మిక సంఘం కార్యనిర్వాహక గౌరవాధ్యక్షులు కాసాని రాము అన్నారు. శనివారం అమరావతిలో హోంమంత్రి వంగలపూడి అనితకు ప్రభుత్వం కేటాయించే మద్యం దుకాణాలు కల్లు గీత కార్మికులకు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనిత మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని తద్వారా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : యువత తమలోని నైపుణ్యాలను వెలికి తీసి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువతీ యువకులు కృషి పట్టుదలతో భవిష్యత్తుకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. నియోజకవర్గంలోని యువత యువకుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తన వంతు బాధ్యతగా జాబ్ ఫెయిర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉచితంగా జాబ్ ఫెయిర్ 250 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెల్లముడి వెంకట్, హెచ్ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.

టీడీపీలోకి సర్పంచ్ గంధం ఎల్లమంద

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం, బొట్లపాలెం గ్రామంలో శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ల సాక్షంలో బొట్లపాలెం గ్రామం లోని గ్రామ సర్పంచి గంధం ఎల్లమంద, వారి అనుచరులు గంధం పెద్ద ఏసు, గంధం చిన్న యేసు, గంధం సైమాను, రావినూతల చిన్నా, గంధం అక్కరావు, గంధం నాగేష్, గంధం ఏబు, గంధం సుదర్శన్ బాబు, మహేష్ బాబు వైసీపీ ని వీడి తెలుగు దేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బొట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు అచిరెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రాష్ట్రం

- విజన్ 2047వైపు చంద్రబాబు అడుగులు
- నియోజకవర్గంలో రూ.30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - యద్దనపూడి : గత వైసిపి పాలనలో సంక్షోభంలోకి వెళ్లిన పాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరు నెలల కాలంలోనే సంక్షేమం దిశగా పయనించేలా అద్భుత పాలన సాగించారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో 25 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ల, రైతులు పెదపల్లి పాపారావు, మద్దినేని బ్రహ్మానందం, ప్రభుత్వ చేయూత ద్వారా నిర్మించుకున్న గోకుల షెడ్లను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా చంద్రబాబు ఆరు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. అపార అనుభవం ముందు చూపగల చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపేందుకు 2047 దిశగా ప్రగతి పదంలో నడిచేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా రాష్ట్రాన్ని నిలపాలని కృతనిశ్చేయంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చంద్రబాబు అపార అనుభవాన్ని రంగరించి అభివృద్ధి సంక్షే మాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆరు నెలల పాలనలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులను తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఆరు నెలల్లోనే ప్రతి ఊరు వాడలో వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి సీసీ రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఆరు మండలాల్లో మూడు కోట్ల 30 లక్షల రూపాయలతో 175 గోకులాలు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడిం చారు. రూ.30 కోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రూ.9 కోట్లతో ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తులు చేశామని వివరించారు. సిమెంట్ రోడ్లు వద్ద శిలాఫలకాలు ఆవిష్కరించి సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, గుదే పాండురంగారావు, కొరిటాల వంశీ కృష్ణ, నల్ల పనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య, వెంకటస్వామి, బోయపాటి సాంబశివరావు, కోయ సతీష్, కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్, దొడ్డ అప్పారావు , వజ్జా సుబ్బరామయ్య, వంకాయల పాటి సుబ్బారావు, ఆర్ వరద బాబు, ఈదల అనిల్ కుమార్, సుధాకర్, పటాన్ భాష, జనసేన అధ్యక్షుడు రామకృష్ణ, తహసీల్దార్ రవికుమార్ , ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏడిఏ ఎస్ మోహన్ రావు, ఏవో ఎం.మేరమ్మ, ఏపీఓ రమేష్ ఈఓఆర్డి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రజలకు మేలు చేసే అవకాశం రావటమే అధికారమని నమ్మి నిరంతరం ప్రజా శ్రేయస్సుకై తపించిన మహానేత నందమూరి తారకరామారావు అని మండల టీడీపీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంఆర్ కె మూర్తి,దివి రాంబాబు, పెనుమర్తి రత్తయ్య, కందుల వెంకటేశ్వర రావు, దివి శ్రీనివాసరావు, గుర్రం పున్నారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల టౌన్ : యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పార్లమెంట్ ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో టీడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు స్టేట్ లీగల్ సెక్రెటరీ బీమా లీలా కృష్ణ, మాజి సర్పంచ్ కత్తి దానియేలు, నక్క ప్రకాష్,బోగిరి రామారావు, గవిని ప్రసాద్, కర్నేటి కొండలు,భీమా కోటేశ్వరరావు, మడా బుజ్జిబాబు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఖాసీం, నీటి సంఘ డీసీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్,టిడిపి యువ నాయకులు నిజాం,మీరా, రహీం, ఫెదరిక్, అహమద్, సాదిక్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు : తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచాన్ని చాటిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండలంలోని తెదేపా నాయకులు అన్నారు. శనివారం పలు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహాలకి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ రజాక్. కామినేని జనార్దన్, శివ నాగేశ్వరావు. తాటి నాగేశ్వరరావు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

కారంచేడు : స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కారంచేడు గ్రామంలోని కృష్ణకాలవ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కారంచేడు తెలుగుదేశంపార్టీ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలిక శివపార్వతి, ఎంపీటీసీ నక్కల శేషారత్నం, చాగంటి లక్ష్మీనారా యణ, అగ్రికల్చర్ చౌదరి, జాగర్లమూడి ప్రహ్లాద్, పోతిని ఉదయ్,నల్లగొర్ల శ్రీరాములు, పోతిని నాగేశ్వర రావు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం : టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండలంలోని చందోలులో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్ అలాగే సంగుపాలెంలో టీడీపీ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి అలాగే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆరాధ్య దైవంగా నిలిచిన ఎన్టీఆర్ ఓ యుగపురుషుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నారాయణ, నరసరాజు, కిషోర్ రెడ్డి, దీనబాబు,

పొన్నలూరు : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి డోలాబాల వీరాంజనేయ స్వామి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు మరియు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు కర్ల కోటిరెడ్డి, వెంకటనారాయణ, మండవ మురళి మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు భాష, పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మనం నివసించే ప్రాంతంలో ఎక్కడా కూడా వ్యర్థాలను వేయకుండా క్రమ పద్ధతులు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తే ఆ వ్యర్థాల నుండి రీసైక్లింగ్ చేసి సంపదను సృష్టించే విధంగా సిద్ధమవ్వాలని ప్రజలను ఈ కార్యక్రమం సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మేదరమెట్ల పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ మన్నే దుర్గారావు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

చిన్నగంజాంలో:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నగంజాం గ్రామ పంచా యతీలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి కె.అంజయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు కార్యాలయాలను, రహదారులను శుభ్రపరిచారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయిని ఆత్మారావు,ఎమ్మార్వో ప్రభాకర్ రావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు : స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాన్ని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ శనివారం తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపును పాటించాలని కోరారు. గడ్డపార, చెలక పార పట్టి స్వచ్ఛ కార్మికులతో కలిసి పరిసరాల శుభ్రత పనులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు శాగం కొండా రెడ్డి, మానం రమేష్ బాబు, కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే), నియోజక వర్గ అధ్యక్షుడు షేక్ మీరా మోహినుద్దీన్, తాళ్లూరు యువ నాయుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటి చైర్మన్ తూము శివ నాగి రెడ్డి, సొసైటీ చైర్మన్ గొంది రమణా రెడ్డి (సమర), కైపు రామ కోటి రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, పాశం సూరిబాబు, పిన్నిక రమేష్, యువ నాయకుడు నవులూరు విద్యాసాగర్, సునుం ఆదినారాయణ రెడ్డి, పాలం అంజి రెడ్డి, వంగపల్లి నాగేశ్వర రావు, చాట్ల డానీ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సుజాత , తాళ్లూరు గ్రామ కార్యదర్శి రమణా రెడ్డి పాల్గొన్నారు.

పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు

విశాలాంధ్ర- మార్కాపురం : బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షులుగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి పెద్దారవీడు మండల అధ్యక్షులు బొచ్చు మల్లారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణ, జిల్లా కార్యదర్శి చిన్నయ్య, చక్రి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ తాండ్ర పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంపీటీసీ తాండ్ర సాంబ శివరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు, ప్రజా సంఘాల, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు ప్రజలు అధికారులు తాండ్రకు శుభాకాంక్షలు తెలిపారు. సమర్థత కలిగిన నాయ కత్వ పటిమతో అసోసియేషన్ను ముందుకు తీసుకువెళ్తున్న సంఘ అధ్యక్షుడు నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద, జాయింట్ సెక్రటరీ అసోది రామకృష్ణా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైని కులు తోట దుర్గారావు, కృష్ణారావు, నిజాముద్దీన్ మాజీ సైనికులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల రాజ్యాధికారనేత ఎన్టీఆర్

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి వర్యులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహనీయుడిని స్మరించుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక

ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్ అని, సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీగల నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ, నందమూరి అభిమానులు 206 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జెవి నారాయణ, పిడతల రమేష్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో రజ్జబ్ బాషా

విశాలాంధ్ర - సీఎస్‌పురం : ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పామూరులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఒంగోలు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా పాల్గొని రక్తదానం చేశారు. పామూరులో ఏర్పాటు చేసిన మెగా లెజెండ్ బ్లడ్ క్యాంపు కార్యక్రమం శనివారం సత్యనారాయణస్వామి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. రక్తదానం చేసిన వారిలో షేక్ ఖలీల్‌బాషా, పామూరు పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్, మాజీ సర్పంచి డీవీ మనోహర్, సయ్యద్ అమీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం డిపో మేనేజర్ సయానా బేగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల ఎస్సై మాధవరావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణారెడ్డి ముఖ్య అతిథులుగా ఇచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు భద్రత సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, సర్పంచ్ బ్రహ్మారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,పెంచికల రామకృష్ణ, బల సాని కోటయ్య, తాతపూడి బుజ్జి,మాసేపోగు ఎర్రయ్య, యలనాటి చిన్న కోటయ్య, మురహరి శ్రీను,సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కొడిదెల వెంకటేశ్వర్లు, చెక్కా హనుమంతరావు, షేక్ నాసర్‌వలి, యలనాటి చిన్న కోటయ్య,కత్తి తిరుపాలు,కత్తి కిషోర్, తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, కాటే పల్లి చిన్న ఆవులయ్య, గుమ్మ చిన్న కొండయ్య,బాచి కోటిరెడ్డి, బెల్లంకొండ నాగూరు, ముక్కు శ్రీనివాసరెడ్డి,షేక్ మస్తాన్,తానిగుండాల వెంకట రామయ్య, సానికొమ్ము సుబ్బయ్య,దేవవరం,షేక్ నాసర్ వలి,పెద్ద కాశయ్య, కుందూరు నారాయణరెడ్డి, శ్యామల పుల్లారెడ్డి,కొమ్మర్ల అచ్చయ్య గంటా రవీంద్రారెడ్డి, పరిసపోగు యేసయ్య,గాయం సుబ్బయ్య మూరక శ్రీనివాస రెడ్డి,రాజేష్,సుబ్బు, మీసేవ సుధాకర్,నాగంపల్లి సుబ్బయ్య పాల్గొన్నారు.

దళిత యువకుడి బలవన్మరణానికి
కారకులైన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర- నాగులుప్పల పాడు : దళిత యువకుడి బల వన్మరణానికి కారకులైన హరి జి లక్ష్మి ఆమె తండ్రి తిరుమల రావు యామిని చౌదరి నిలను వెంటనే అరెస్టు చేయాలని దళిత నాయకుడు కుమ్మూరి సుధాకర్ అన్నారు. ఈనెల 15వ తేదీ నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన వ్యాపారవేత్త కందుల. దానియేలు చిన్న కుమారుడు కందుల ప్రవీణ్ ని ప్రేమ పేరుతో మోసం చేసి, కులం పేరుతో దూషించిన కారణంగా ఆత్మహత్య చేసుకొన్నారని, ఈ కేసుకు సంబంధించి స్థానిక ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు జరిపిన విచారణలో భాగంగా ఈ సంఘటన చాలా శోచనీయం ప్రేమ పేరుతో మోసం చేసి తన ఆర్థిక అవసరాలు తీర్చుకొని ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్లిన అనంతరం కులం వ్యత్యాసాన్ని బయటపెట్టి కులం పేరుతో దూషించి కందుల ప్రవీణ్‌ని కుటుంబాన్ని బెదిరించిన ఒంగోలు గోపాల్ నగరకు చెందిన వాకా తిరుమలరావు, తన కూతురు హరిని లక్ష్మి యామిని చౌదరిని లను వెంటనే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేసి, కందుల దానియేలు కుటుంబానికి న్యాయం చేయాలని కుమ్మూరి సుధాకర్ డిఎస్పి గారిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పక్కెల వజ్రం బాబు కొలకలూరి విజయకుమార్ కోండ్రు దాసూ కొండా శ్రీను యాదల నాగరాజు పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - జరుగుమల్లి : జరుగుమల్లి మండలం కె బిట్రగుంట గ్రామ పరిధిలోని జాతీయ రహదారి బెల్లం కోటయ్య ఫ్యాక్టరి సమీపాన సదరు మండల కె బిట్రగుంట గ్రామానికి చెందిన పొందూరి ప్రసన్నం (70)రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బిట్రగుంట గ్రామానికి చెందిన పొందూరి ప్రసన్నం తండ్రి వెంకయ్య ఒంగోలు వైపు రోడ్డు దాటు తున్న క్రమంలో కావలి నుండి విజయవాడ వైపు వెళ్తున్న నెల్లూరు జిల్లా బోగోలు మండలం కమ్మపాలెం అరుంధతి వాడకు చెందిన యాసవరపు ప్రశాంత్ కుమార్ టూ వీలర్ నెంబర్ (ఏ పి 40 ఈ యం 5327)బైక్ అదుపుతప్పి బలంగా ఢీకొనడంతో వ్యక్తి తలకు గాయమై సంఘటనా స్థలంలోనే చనిపోయాడు. జరుగుమల్లి ఎస్ఐ సంఘటన స్థలానికి చేరు కొని కేసు నమోదు చేసి మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించారు.

IN THE COURT OF THE PRL DIST. JUDGE, GUNTUR.
TOP No. 343 / 2024

Between :
Shaik Rahamthunissa ...Petitioner
And
Nakkala Nagarina & Others ...Respondents
To,
R-5:Shaik Samimunnisa Bi, W/o.Shukur, R/o. Pedamattapudi(V), Nagaram(Md), Bapatla Dist. JCJC Bapatla.

పై నెంబరు TOP పిటీషనులో 5వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం **ది.27-01-2025**కి వాయిదావేసినారు. కావున ఆ రోజు **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టు వారి యెదుట స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీపరోక్షమున తీర్మానించబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది:27-01-2025.

పి. రఘురాం, ఎం. బాల సుందరి,
అడ్వకేట్స్, గుంటూరు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 19 । జనవరి । 2025

కొత్త లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : గృహ నిర్మాణ శాఖ ద్వారా ఏర్పాటైన కొత్త లే అవుట్‌లలో అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన లే అవుట్‌లలో 40శాతం గృహ నిర్మాణాలు జరిగితే రహదారులు నిర్మిస్తామని కలెక్టర్ చెప్పారు. సదరు లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే గృహ నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. ప్రాథమిక సమస్యలన్నీ పరిష్కరించడానికి యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 287 లే అవుట్‌లు ఉండగా పిఎంఏవై కింద పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని లే అవుట్‌లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 287 లే అవుట్‌లలో అత్యవసరంగా 195 సిసి రోడ్లు నిర్మించాలని గుర్తించినట్లు చెప్పారు. అలాగే 185 సిసి డ్రైన్లు నిర్మించాలన్నారు. 95 లే అవుట్‌లకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని, రాష్ట్ర వ్యా ప్తంగా ఒక లక్ష గృహాల గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలు ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేరుకోవాలని ఆదేశించారు. పిఎంఏవై కింద ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సహాయం రూ.2. 50 లక్షలకు పెరగడం సంతోషదాయకమని కలెక్టర్ అన్నారు. నగదు పెంచి ఇస్తున్న పథకానికి అర్హులైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగు తుందన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 2,800 కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. పట్టణ ప్రాంతాలలో 305 కుటుంబాలను, గ్రామీణ ప్రాంతాలలో 89 కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. మొత్తంగా జిల్లాలో 3,194 కుటుం బాలను అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. వారందరికీ పక్కా గృహాలను మంజూరు చేస్తామ న్నారు. ప్రభుత్వం మంజూరు చేసే గృహాలను శరవేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. గృహ నిర్మాణ పథకానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించినట్లు వివరించారు. గృహ నిర్మాణాలు చేసుకునే స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేకంగా రుణ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. 14,603 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించాలనే లక్ష్యానికి కేవలం 4,671 వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే పూర్తి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నెలరోజుల గడువులో లక్ష్యాలను అధిగమించాలన్నారు. గృహ నిర్మా ణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు సూక్ష్మ ప్రణాళికతో ముందుకు సాగాలని వారిలో స్ఫూర్తిని నింపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్దిదారుల సర్వే పూర్తయిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. జిల్లాలో 19,787 మంది లబ్దిదారులకు పక్కా గృహాలను 2017 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అందులో 14,000 మంది లబ్దిదారులు తమ గృహ నిర్మాణాలను పూర్తి చేశారన్నారు. కేవలం ఇద్దరు మాత్రమే నిబంధనలు దాటి అదనపు విస్తీర్ణంలో గృహాలను నిర్మించుకున్నారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులంతా గృహాలను నిర్మించుకోలేదని వివరించారు. ఆమేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజా ప్రతినిధులు, ముఖ్య అతిథులు ప్రభుత్వానికి ఇచ్చిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కలెక్టరేట్ సిబ్బంది చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్లిప్తంగా విధులు నిర్వహించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వర్లు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగుదనానికి ప్రతిరూపంగా ఎన్టీఆర్ నిలిచారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాపట్ల పట్టణ ఏరియా వైద్యశాలలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ, ఎన్టీఆర్ వెండితెరపై రారాజుగా వెలుగొంది రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీని స్థాపించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది అన్నారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అని పేర్కొన్నారు. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కోసం విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపిపి మానం విజేత, తోట నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, పల్లం సరోజిని, కాగిత నాగభూషణకుమారి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే పోలీసు పల్లె నిద్ర

విశాలాంధ్ర - నిజాంపట్నం : నేరాల నియంత్రణకే గ్రామాల్లో పోలీసు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, అసాంఘిక కార్యకలాపాలు అయిన కోడిపందాలు, పేకాటలు తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కె.తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హామీలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకుల బుద్ధి మారలేదు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : పదకొండు సీట్లకు వైసీపీని పరిమితం చేసినా ఆ పార్టీ నాయకుల బుద్ధి మారలేదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. శనివారం మండలంలోని సింగరకొండపాలెంలో మంత్రి పర్యటించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ వ్యవసాయానికి 9 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఉచిత విద్యుత్తు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తప్పుడు వార్తలు ప్రచురించే సాక్షిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల రక్షిత శుద్ధి కేంద్రాన్ని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత విభాగం జాతీయ కార్యదర్శిగా

దివి రాంబాబు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : అఖిలభారత పద్మశాలీయ సంఘం చేనేత విభాగం జాతీయ కార్యదర్శిగా దివి రాంబాబు ఎన్నిక అయ్యారు. ఈ మేరకు అఖిలభారత పద్మశాలీయ సంఘ అధ్యక్షులు కందగండ్ల స్వామి వద్ద నుండి నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ఇంతటి గురుతర బాధ్యతను తనకు అప్పగించిన అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి గద్దం జగన్నాథం రాష్ట్ర పద్మశాలీయ సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరావు ఇతర సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన ఈ బాధ్యతను సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాంబాబు అన్నారు. పద్మశాలి సంఘ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, పెనుమర్తి రత్తయ్య, అందే సాంబశివరావు, గుర్రం పున్నారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : నందమూరి తారక రామారావు భారతదేశంలో సంక్షేమానికి ఆద్యుడని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్థంతి సందర్భంగా చీరాల నియోజక వర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో చీరాల బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని అదొక ప్రభంజనమన్నారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చి తెలుగువాడి విశ్వరూపం దేశానికి చూపించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొగడదండ రవికుమార్, గజవల్లి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శివరామప్రసాద్, చంద్రమౌళి, భద్రయ్య, ఎంఆర్ఎఫ్ రమేష్, సురేష్, మొహిద్దీన్, సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, చీరాల పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.